## క్లుప్తంగా

### కేతరాజుపల్లిలో గజపూజ మహోత్సవం



కేతరాజుపల్లిలో గజపూజ మహోత్సవ దృశ్యం

**పుల్లంపేట :** మండల పరిధిలోని కేతరాజుపల్లి గ్రామంలో పండ్రభజన గురువు యానాదయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది చిన్నారులకు అడుగు భజన, పండ్రభజన శిక్షణ ఇచ్చారు. ప్రతి గ్రామంలో చిన్నారులు చెక్కభజన, కోలాటం, పండ్ర భజన నేర్చుకోవాలని యానాదయ్య తెలిపారు. శనివారం గ్రామ ప్రజలు గజపూజ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

### ఘనంగా కాలభైరవుడికి అభిషేకం



కాలభైరవుడిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

**నందలూరు :** మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పక్కనే వెలసిన వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు సరసా రవి స్వామి ఆధ్వర్యంలో శనివారం అష్టమి సందర్భంగా కాలభైరవుడికి ఘనంగా అభిషేకం నిర్వహించారు. అలాగే శ్రీ అభయాంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రవిస్వామి మాట్లాడుతూ అష్టమి రోజున కాలభైరవుడికి పూజ చేసినచో కష్టాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

### రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకుడితో సీఐటీయూ నేతలు

**రాయచోటి అర్బన్ :** రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణం పోస్తుందని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీఐటీయూ వ్యవస్థాపకుడు పర్సా వెంకట రత్నం శత జయంతిని పురస్కరించుకుని సీఐటీయూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను రక్తదానం చేసేలా సీఐటీయూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాల నిర్వహణకు కృషి చేస్తామని సీఐటీయూ నేతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జాబీర్, రాజారమేష్, కేవీపీఎస్ జిల్లా కోకన్వీనర్ వెంకటయ్య, రైతు సంఘం నాగబసిరెడ్డి, నేతలు సుబ్రమణ్యంరాజు, చెన్నయ్య, అశోక్, బి.వి.రమణ మాధవయ్య, శేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా దర్బార్ వేదికగా సమస్యల పరిష్కారం



మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**రాయచోటి టౌన్ :** ప్రజాదర్బార్ వేదికగా సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. శనివారం రాయచోటి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి పలు సమస్యలను వినతుల ద్వారా స్వీకరించారు. అనంతరం అన్ని విభాగాలకు చెందిన అధికార సంఘాల నాయకులు, ప్రజలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు.

**కార్యకర్తలను ఆదుకుంటాం**

**రామాపురం :** టీడీపీ పార్టీ కార్యకర్తలను ఆదుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామం టీడీపీ నాయకుడు గాలివీటి సురేంద్రరెడ్డిని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఆగ్రోస్ వెంకటరామిరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, దేవరెడ్డి, గాలివీటి లక్ష్మారెడ్డి, యోగాం జలరెడ్డి, రామకృష్ణగౌడ్, సహదేవరెడ్డి, అంజనారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని రక్షించుకుందాం



ప్రభుత్వ బడిని రక్షించుకుందాం కరపత్రాలు విడుదల చేస్తున్న యూటీఎఫ్ నేతలు

**రాయచోటి అర్బన్ :** ఉచిత విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులపై ఉందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్ అన్నారు. శనివారం మధ్యాహ్నం పట్టణంలోని అలీమాబాద్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఆయన యూటీఎఫ్ నేతలతో కలసి ప్రభుత్వ బడిని రక్షించుకుందాం– పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం అంటూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి, సమానత్వ భావనలు ఏర్పడేలా విద్యాబుద్ధులను నేర్పడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవడం ద్వారా ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ఊరి బడిని ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోనే కాక ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలోనూ సామాజిక సేవాదృక్పథంలోనూ, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాయచోటి కార్యదర్శి రాజారమేష్, చాన్‌బాషా, జయన్న, రహంతుల్లా, మహమ్మద్ ఇలియాస్, జగదీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం బాగు



చిన్నమండెం : రైతులకు టార్పాలిన్ పట్టలు, డ్రమ్ములను పంపిణీ చేస్తున్న హరిత

**చిన్నమండెం :** ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటల వలన ఆరోగ్యం ఎంతో బాగుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరిత అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం పీఎంఏజీవై పథకం ద్వారా డ్రమ్ములు, టార్పాలిన్ పట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసి రైతులు వారి వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి వ్యవసాయ దిగుబడులు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడర్ చందురెడ్డి, మండల పాయింట్ పర్సన్ సుబ్రమణ్యమాచారి, మార్కెట్ మాస్టర్ ట్రైలర్ పద్మావతి, ఐబీ మాస్టర్ ట్రైలర్ శ్రీనివాసులు, ఎన్నఫ్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, యూనిట్ ఇన్‌చార్జిలు, డిజిటల్ ఇన్‌చార్జిలు, మోడల్ మేకర్లు, అన్ని గ్రామాల ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

**రైతులకు పట్టలు, డ్రమ్ములు పంపిణీ**

**లక్కిరెడ్డిపల్లి :** మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత డ్రమ్ములు, పట్టలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ, లక్కిరెడ్డిపల్లి మండల టీడీపీ నాయకులు మధుస్ మోహన్, టీడీపీ నాయకులు సిద్ధక వెంకటరామిరెడ్డి, షఫీ నాయక్, ఆరీఫ్, ఉమా మహేశ్వర్‌రెడ్డి, సురేంద్రరాజు, వెంకట్రామరాజు, మల్లి, సంజీవరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగార్జున, గ్రామ నాయకులు రామాంజనేయులు, వేమయ్య, వెంకటేష్, రమణ, శివ, రైతులు, మహిళలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### పింఛన్‌దారులు ఇళ్ల వద్దనే ఉండాలి

**సిద్దవటం :** సిద్దవటం, పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పింఛన్‌దారులు జూలై 1వ తేదీన ఇళ్ల వద్దే ఉండాలని సచివాలయ సిబ్బంది ఎన్‌టీఆర్ భరోసా పింఛన్‌లను పంపిణీ చేస్తారని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సిద్దవటంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల వద్దనే పింఛన్‌లను సచివాలయ సిబ్బంది చేత పంపిణీ చేయిస్తుందన్నారు. 1, 2వ తేదీలలో రెండు రోజుల పాటు పింఛన్‌ల పంపిణీ ప్రక్రియ ఉంటుందని ఆయన అన్నారు.

### విద్యా సామగ్రి వితరణ

**బి.కొత్తకోట:** మండలంలోని జరప్పల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్నపూర్ణ ఫౌండేషన్ తరపున శనివారం నోటు పుస్తకాలు, పెన్నులు, కాపీ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేశారు. 20 మంది విద్యార్థులు వీటిని అందుకున్నారు.

## ఉద్యోగ విరమణ తప్పనిసరి



వీరబల్లి : రామాంజులు దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పెనగలూరు పోస్టల్ ప్యాకర్ సుబ్బరాయుడు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం



రాజంపేట : చంద్రశేఖర్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**వీరబల్లి :** ఉద్యోగ విరమణ తప్పనిసరి అని వక్తలు తెలిపారు. మండలంలోని మట్లి పంచాయతీలో కార్యదర్శిగా పని చేస్తున్న రామాంజులు ఉద్యోగ విరమణ పొందారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయనకు శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామాంజులు దంపతులను ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందడం సాధారణమని, రామాంజులు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగార్జునాచారి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పోస్టల్ ప్యాకర్‌కు సన్మానం**

**పెనగలూరు (ఓబులవారిపల్లె) :** మండల కేంద్రమైన పెనగలూరు సబ్ పోస్టాఫీసులో పని చేస్తున్న ప్యాకర్ సింగనమల సుబ్బరాయుడును శనివారం ఘనంగా సన్మానించారు. సుబ్బరాయుడు ఉద్యోగ విరమణ పొందడంతో పోస్టల్ సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజంపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్యతోపాటు పెనగలూరు పోస్టల్ ఎస్‌పీఎం రామ్మోహన్ నాయక్ మాట్లాడుతూ సుబ్బరాయుడు తపాలా శాఖ కార్యాలయంలో ప్యాకర్‌గా మంచి సేవలు అందించారని కొనియాడారు. గతంలో చక్రంపేట తపాలా కార్యాలయంలో కూడా పని చేశారని అన్నారు. అనంతరం సుబ్బరాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీపీఎంలు కరుణాకర్‌రెడ్డి, కార్తీక్, పెంచలయ్య, విజయమ్మ, బ్రాంచ్ పోస్టమ్యాన్‌లు శివశంకరయ్య, సంజీవ్, వంట శివశంకర్, మహాలక్ష్మీ, సోహేయిల్, రమణారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**రిటైర్డ్ ఉద్యోగికి వీడ్కోలు**

**రాజంపేట :** చిత్తూరు జిల్లాలో పశుసంవర్ధకశాఖ జెడీగా పని చేసిన చంద్రశేఖర్‌గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం స్థానిక కళాంజలి కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. జర్నలిస్టు మలిశెట్టి సుబ్బరాయుడు, న్యాయవాది సురేష్, టీడీపీ మహిళా నాయకురాలు నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులగౌడ్, హేమప్రశాంతి, శివశంకర్‌గౌడ్, ఎన్ఆర్ఐ వంశీగౌడ్, హెచ్ఎం ప్రమీల, పీఆర్ ఏఈ భీమవెంకటేశ్వరవరప్రసాద్‌లు పాల్గొని చంద్రశేఖర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. శాఖపరంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## లోక్ అదాలత్‌లో 102 కేసుల పరిష్కారం



రాయచోటి టౌన్ : లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు



లక్కిరెడ్డిపల్లి : లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి షైజున్నీషా

**రాయచోటి టౌన్ :** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 102 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. రాయచోటి కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా రాయచోటి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుంచి వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో నుంచి మొత్తం వచ్చిన కేసులు నుంచి 102 కేసులను పరిష్కరించినట్లు జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఈ.ప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి జీసీ ఆసీఫ్ సుల్తాన్, మొదటి అదనపు సివిల్ జడ్జి డాక్టర్ శారద తెలిపారు. ఈ కేసులలో క్రిమినల్, ఎన్‌వీటీపీ, యాక్టు యాక్సిడెంట్లు, చెక్ బౌన్స్‌లు, ఎన్ఐ యాక్టు కేసులు, ఇన్సూరెన్స్‌లకు సంబంధించి ఎంవీఓపీ వంటి కేసులు అన్నీ కలసి పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కేసుల ద్వారా మొత్తం రూ.1,21,53,954లు బాధితులకు అందజేసినట్లు చెప్పారు. ఈ కేసుల పరిష్కారంలో సభ్యులు వీరభద్రయ్య, ఆదిరెడ్డి నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**లక్కిరెడ్డిపల్లి :** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిలు రూ. 28,59,002ల నగదు వసూలైనట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, క్రిమినల్ కేసులు కూడా పరిష్కారం అయినట్లు తెలిపారు. గ్రామాలలో చిన్నచిన్న గొడవలకు, కక్షలు, కార్పణ్యాలకు పోయి జీవితాలను పాడుచేసుకోవద్దని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి షైజున్నీషా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, బాలాజీ, రెడ్డన్న, చెన్న కృష్ణయ్య, సిద్దయ్య, వివిధ మండలాలకు చెందిన పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దవటం :** సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో, బద్వేల్‌లో శనివారం జరిగిన జాతీయ లోక్ ఆదాలత్‌లో 87 కేసులు పరిష్కారం అయ్యాయని, రూ. 8.66 లక్షలు రికవరీ అయినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. బద్వేల్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి సిద్దవటం కోర్టుకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండటంతో బద్వేల్ లోక్ అదాలత్ ద్వారా సిద్దవటం కోర్టు పరిధిలోని 87 కేసులు పరిష్కారమయ్యాయన్నారు.

## ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**తంబళ్లపల్లె:** స్థానిక టీఎస్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో రెండవ విడత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో 31, ఫిట్టర్‌లో 39, సివిల్‌లో 23 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్, ఇంటర్మీడియట్‌లో పాస్ లేక ఫెయిలైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూలై నెల 24వతేదీ లోపు ఒరిజనల్ సర్టిఫికెట్లుతో ఐటీఐ కార్యాలయంలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే అర్హత పొందే అవకాశం ఉంటుందన్నారు.

### భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సవం

**మదనపల్లె సిటీ:** స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామికి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ రమణ, మాజీ చైర్మన్ బింగి పాండు, అర్చకులు గోవర్ధన్‌భట్టార్‌లు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అధైర్యపడొద్దు



వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి

**వీరబల్లి :** మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రభుత్వం లేదని అధైర్యపడవద్దని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి తెలిపారు. శనివారం వీరబల్లి మండలం వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, మురళీధర్ రెడ్డిల తల్లి, మాజీ జిల్లా పరిషత్ మెంబర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గాలివీటి రామలక్ష్మమ్మ ద్వితీయ వర్ధంతి కార్యక్రమానికి అమర్నాథరెడ్డి హాజరై మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి, తాను అండగా ఉంటామని, ఏవైనా సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇటీవల కొందరు సంఘంవాండ్లపల్లి వైఎస్ఆర్‌సీపీ సర్పంచ్ భూమిలో ఉన్న మామిడి చెట్లను నరికివేసిన విషయాన్ని తెలుసుకున్న ఆయన సర్పంచ్ కృష్ణయ్య ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. తదుపరి పెదివీడు గ్రామ వైఎస్ఆర్‌సీపీ నాయకునికి ఇటీవల ప్రమాదంలో గాయాలు కావడంతో ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



శివారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి :** మండలంలోని యర్రగుడి గ్రామం మూడిళ్లపల్లికి చెందిన లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు యర్రంరెడ్డి కుమారుడు శివారెడ్డి (46) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మూడిళ్లపల్లికి చేరుకున్నారు. శివారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి శివారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, రామాపురం మండల మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ రవిరాజు, రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్‌లు సంజీవరెడ్డి, రాజబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు వినయ్ కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, ఆనంద్, కాలాడి నాగిరెడ్డి, భాస్కర్ తదితరులు నివాళులర్పించారు.

### రెన్యువల్ చేసుకోవాలి

**పెద్దతిప్పసముద్రం:** స్థానిక సొసైటీ బ్యాంకులో రైతులకు ఉన్న ఓటు హక్కు కొనసాగాలంటే సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని బ్యాంకు సీఈఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్, రేషన్ కార్డు, పాన్ కార్డు, రెండు ఫోటోలను అందజేసి సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని, లేకుంటే ఓటు హక్కు రద్దు అవుతుందన్నారు.